పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- ప్రతి శుక్రవారం డ్రై డే తప్పక పాటించాలి
- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఆత్మకూరు, ఆగస్టు 9 : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంతోపాటు స్వచ్ఛదనం– పచ్చదనం చివరిరోజు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీతోపాటు మండలంలోని బాలకిష్టాపూర్, పట్టణంలోని మొదటివార్డు ఖానాపూర్‌లో పర్యటించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలలో నిల్వనీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. నిల్వనీటితోనే దోమలు వ్యాప్తిచెంది మలేరియా, డెంగీ, చికన్‌గున్యా తదితర ప్రాణాంతక రోగాలు వస్తాయన్నారు. స్వచ్ఛతతోనే దోమల వృద్ధిని నియంత్రించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పక పాటించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను తనిఖీ చేసి, అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అంతకుముందు పట్టణంలోని ప్రకృతివనాన్ని సందర్శించి పాలకవర్గాన్ని అభినందించారు. అదేవిధంగా సర్కారు దవాఖానను సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. మొదటిసారిగా మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ దంపతులు, వైస్‌చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు స్వరణ్‌సింగ్, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర, ప్రోగ్రాం అధికారులు సాయినాథ్‌రెడ్డి, పరిమళ, తాసీల్దార్ రాజు, ఈవోపీఆర్‌డీ శ్రీరాంరెడ్డి, కమిషనర్ నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు కిషన్‌చంద్, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

అమరచింత, ఆగస్టు 9 : సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి శుక్రవారం చేపట్టే డ్రైడేలో అధికారులు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సురభి ఆదర్శ్ సూచించారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులో శుక్రవారం నిర్వహించిన డ్రైడేలో కలెక్టర్ పాల్గొన్నారు. మొదటిసారి అమరచింతకు వచ్చిన కలెక్టర్‌కు చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ నూరుల్‌నదీబ్ మొక్కను అందజేసి స్వాగతం పాలికారు. అనంతరం సీనియర్ చేనేత కార్మికుడు లచ్చన్నను పూలమాల శాలువాతో సన్మానించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ దవాఖాన, అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని సింగంపేట గ్రామంలో చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యాలయంలో పాల్గొని మొక్కను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, తాసీల్దార్ రమేశ్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నదీబ్, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప, స్వరణ్‌సింగ్, వైద్యులు రూపశ్రీ, నిఖిత, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, వివిధశాఖల అధికారులు ఉన్నారు.

పాఠశాలలో చిన్నారుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ సురభి

డ్రై డే కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహించాలి

కొత్తకోట, ఆగస్టు 9 : ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంతోపాటు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని 14వవార్డులో డ్రై డే పనులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ డ్రై డే పాటిస్తున్నారా లేదా ఎక్కడైనా నీరు నిల్వ ఉందా అని పరిశీలించారు. నీరు నిల్వ ఉండడంతో రోగాలు దరి చేరుతాయని, ఇంటి ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య నారాయణ, కౌన్సిలర్లు పద్మాఅయ్యన్న, భరత్‌భూషణ్ పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, ఆగస్టు 9 : పట్టణానికి చెందిన సుధాకర్ ప్రమాదంలో గాయపడి కర్నూల్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం ఎమ్మెల్యే విజయుడు బాధితుడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, రఘురెడ్డి, శేఖర్ ఉన్నారు.

పాఠశాలల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, ఆగస్టు 9 : రాష్ట్రంలోని పాఠశాలల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంతోపాటు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయనతో పాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహిస్తామని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అమ్మ ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసి వసతులను కల్పించిందని ఇప్పటికే జిల్లాలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించిందన్నారు. ఆరునెలల్లో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, అలాగే పట్టణానికి 50 పడకల దవాఖాన, మున్సిపల్ భవనం, మార్కెట్‌యార్డు పనులను పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని అతి పెద్ద మున్సిపాలిటీ అయిన కొత్తకోటను ఆదర్శంగా తీర్చి దిద్దుతామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటాలని, అవి పెరిగి పెద్ద అయి ఫలాలు ఇస్తాయని, పట్టణాన్ని పచ్చదనంతో నింపాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

విద్యార్థికి సన్మానం

కొత్తకోట పట్టణానికి చెందిన శ్రీరామ్ భాస్కర్ వచ్చే నెలలో జపాన్‌లో జరిగే శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞాన అధ్యాయానికి ఎంపికయ్యాడు. పేద విద్యార్థి కావడంతో ఎమ్మెల్యే రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, సర్వణ్ జిత్‌సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంఈవో కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, వివేక్, ప్రశాంత్, మేస్త్రీ శ్రీను, కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మేడికొండలో మొక్కలకు నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

అయిజ, ఆగస్టు 9 : మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మేడికొండ, పులికల్ గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మేడికొండలో పాఠశాల భవనాలను పరిశీలించారు. పులికల్‌లో సెర్ప్ పథకంలో మంజూరైన పథకాలను పరిశీలించి, జెడ్పీహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, ప్రత్యేకాధికారి శ్రీనివాస్, హెచ్‌ఎంలు తిమ్మారెడ్డి, ఉషారాణి పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

గద్వాలటౌన్, ఆగస్టు 9 : రాబోయే గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఈ పంచాయతీ ఆపరేటర్లకు గ్రామ పంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితాను రూపొందించండంపై ఎన్నికల అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీసీఈవో కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్‌సుందర్, శిక్షణ అధికారి రమేశ్ పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.125 of 2024
Between
NEESTHAM CHITS (P) LTD.,
BR. Mahabubnagar ... Disputant
And
Rathlavath Saraswathi and others ... Opponents
To
NOTICE
4) Mudavath Ravindar S/o M. Kishan, aged 37 years, Occ: Police Constable No.2489, Police Station at Revalli of Wanaparthy Dist., R/o H.No.3-21, Dattaipally, Pedda thanda of Chendapur of Wanaparthy Dist.,
5) L.V. Gopal Naik S/o Ramulu Naik, aged 34 years, Occ: Police Constable No.852, Police Station Chinnam bavi Vg & Mdl, Wanaparthy Dist. R/o H.No.12-114, Kotha thanda of Amarachintha Vg & Mdl, Wanaparthy Dist., ... Opponents
Claim for Recovery of Rs.2,22,690/- (Rupees Two Lakhs TwentyTwo Thousand Six hundred ninety only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 24-08-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- జెడ్పీ సీఈవో కాంతమ్మ

మల్దకల్, ఆగస్టు 9: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జెడ్పీ సీఈవో కాంతమ్మ అన్నారు. మండలంలో పెద్దపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని సీఈవో పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లో స్వచ్ఛదనం– పచ్చదనంపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల దగ్గర మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిల్వ నీటితో రోగాలకు ఆస్కారం

పెబ్బేరు, ఆగస్టు 9 : ఇంటి పరిసరాలో నిలిచిన నీటితోనే దోమలు వృద్ధి చెంది రోగాలకు దారి తీస్తాయని అదనపు డీఆర్‌డీవో నాగేంద్ర అన్నారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించారు. నిల్వ నీటిని పారబోయాలని, గుంతలలో నీరుంటే ఆయిల్ బాల్స్ వేసి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

వనపర్తి టౌన్, ఆగస్టు 9: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఉంటుందని ప్రత్యేకాధికారులు అన్నారు. జిల్లాకేంద్రంలో ఉన్న కాలనీలలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని మున్సిపల్ కార్మికులు జేసీబీల సాయంతో తొలగించారు. ఇంటింటికీ తిరిగి నీటి నిల్వ లేకుండా కుళాయిల్లో ఉన్న నీటిని పారబోశారు. అదేవిధంగా చిన్నతరహా ఆహార పదార్థాల షెడ్డులను పరిశీలించి అక్కడ తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నందిమల్ల భువనేశ్వరి, బాషానాయక్, జంపన్న, మాజీ కౌన్సిలర్ శ్యాం, గులాంఖాదర్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

పెద్దమందడి, ఆగస్టు 9 : సీజనల్ వ్యాధులపై గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో సద్గుణ అన్నారు. మండలంలోని వీరాయపల్లి గ్రామంలో చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం, డ్రైడే ప్రైడే కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.

నాటిన ప్రతిమొక్కనూ కాపాడుకోవాలి

అలంపూర్, ఆగస్టు 9 : నాటిన ప్రతిమొక్కను కాపాడుకోవడం మనందరి బాధ్యతని మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో అశోక్‌కమార్ అన్నారు. శుక్రవారం అలంపూర్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రైవేట్ వెంచర్‌లో మున్సిపాలిటీకి కేటాయించిన స్థలంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, చైర్‌పర్సన్ మనోరమ, వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఏఈ మేఘనాథ్‌గౌడ్, కౌన్సిలర్లు ఇంతియాజ్‌అలీ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, ఆగస్టు 9 : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించి భవిష్యత్‌తరాలకు కానుకగా అం దించాలని ఎంపీడీవో రమణారావు,ఎస్సై రమేశ్ అన్నారు. మండలంలోని వెల్టూరు, అయ్యవారిపల్లి, పెద్దమారూర్ గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాలను శుక్రవారం పరిశీలించారు. ముందుగా ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఇంటింటికీ తిరిగి డ్రై డే కార్యక్రమంలో భాగంగా నిల్వ ఉన్న నీటిని పారబోయించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో, టీఏలు, ఆశ , అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు కాల్వను పరిశీలిస్తున్న అదనపు డీఆర్‌డీవో

పారిశుధ్య పనుల పరిశీలన

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 9 : మండలంలోని తిమ్మాపూర్, షేక్‌పల్లి, శాసనూలు గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీవో అజార్‌మోహినుద్దీన్, మండల ప్రత్యేకాధికారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి మొక్కలను నాటారు.

మొక్కలను సంరక్షించాలి

పాన్‌గల్,ఆగస్టు 9: మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్ల పల్లి తండా, చిక్కేపల్లి, శాగాపూర్ గ్రామాల్లో పర్యటించి పారిశుధ్య చర్యలను పర్యవేక్షించారు. అనంతరం పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాలు, రోడ్లపై చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్‌రావు, ఎంపీవో రఘురాములు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యువతిని బెదిరించిన వ్యక్తికి జైలు శిక్ష

- తీర్పు వెల్లడించిన జడ్జి గంటా కవిత

గద్వాల అర్బన్, ఆగస్టు 9 : యువతిని పెండ్లి చేసుకోవాలని బెదిరించి ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణమైన కేసులో నిందితుడికి ఐదేండ్ల జైలుశిక్షతోపాటు రూ.12వేలు జరిమానా విధిస్తూ జడ్జి గంట కవిత తీర్పును వెల్లడించారు. ఘటన వివరాల ప్రకారం డిసెంబర్, 2వ తేదీ 2020లో గద్వాల సమీపంలోని నదీ అగ్రహారంలోని ఓ ఇంట్లో యువతి ఒంటరిగా ఉండడం గమనించిన బోయ కృష్ణ అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి తనను పెండ్లి చేసుకోవాలని లేదంటే చంపేస్తా అని బెదిరించాడు. దీంతో ఆ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కాపాడిన కుటుంబసభ్యులు విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందని వెంటనే పోలీసులకు ఫిర్యాదు లేదు. బంధువులు ధైర్యంతో చెప్పడంతో తమ కూతురిపై బెదిరింపులుకు, వేధింపులకు పాల్పడుతున్నాడని డిసెంబర్ 5, 2020 రోజు గద్వాల టౌన్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి తదుపరి విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో ఇరువర్గాల వాదనల అనంతరం నిందితుడి నేరం రుజువు కావడంతో జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. నిందితుడికి శిక్ష పడేందుకు కృషిచేసిన పీపీ లక్ష్మణ స్వామి, ఏఎస్సీ గుణశేఖర్, డీఎస్సీ సత్యనారాయణ, సీఐ భీంకుమార్, ఎస్సైలు హరిప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, కోర్టు సిబ్బంది శివకుమార్, తిప్పన్న,లక్ష్మణ్ తదితరులను ఎస్పీ తోట శ్రీనివాసరావు అభినందించారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

గద్వాల అర్బన్,ఆగస్టు 9 : తమ ప్రేమను పెద్దలు అంగీకరించడం లేదని ఓ ప్రేమ జంట శుక్రవారం ప్రేమ వివాహం చేసుకొని పోలీసులను ఆశ్రయించిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువకుడు, యువతి కొన్నేండ్లుగా ప్రేమించుకున్నారు. వీరి ప్రేమకు పెద్దలకు ఒప్పుకోరని, శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ఆలయంలో వివాహం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తాము పెండ్లి చేసుకున్నామని, తమ పెద్దల నుంచి ప్రాణహాని ఉందని ఎస్సై శ్రీనివాస్‌కు వివరించారు. ఇద్దరు మేజర్లు కావడంతో ఎస్సై ఇద్దరి తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

అమరచింత, ఆగస్టు 9: బతుకుదెరువు కోసం భార్యాబిడ్డలతో హైదరాబాద్‌కు వలస వెళ్లిన అమరచింత వాసి గొల్ల రాజు (45) విద్యుదాఘాతంలో మృతిచెందిన ఘటన శుక్రవారం ఉప్పల్ ఎక్స్ సమీపంలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌లో నివాసం ఉంటున్న రైతు గొల్లరాజు హార్వెస్టర్ డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. ఇక్కడ పనులు దొరకకపోవడంతో కొంతకాలంలో హైదరాబాద్‌లోని ఉప్పల్ ఎక్స్ సమీపంలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో కూలికి వెళ్లిన చోట ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లుగా కాలనీవాసులు తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు పిల్లలు ఉండగా పెద్ద కూతురికి ఇటీవలే పెండ్లి జరిగినట్లుగా తెలిపారు.

గుర్రంగడ్డకు మరబోటును ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల రూరల్/ఇటిక్యాల, ఆగస్టు 9 : గద్వాల మండలం ద్వీపగ్రామం, గుర్రంగడ్డ ప్రజలకు రవాణా సేవలందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన మరబోటుకు శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బీచుపల్లి పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ గుర్రంగడ్డ బ్రిడ్జి పనులు అతి త్వరలోనే పూర్తి చేయడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం సరదాగా ప్రజలతో కలిని ఎమ్మెల్యే బండ్ల కాసేపు బోటులో ప్రయాణించారు. అనంతరం నదిలో బోరు గుర్రంగడ్డకు చేరుకున్నది.

ప్రజలతో కలిసి బోటులో గుర్రంగడ్డకు ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

వనపర్తి టౌన్, ఆగస్టు 9 : జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పరిసరాల పరిశుభ్రత , సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులు హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఉన్న వంటగదికి వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, హెచ్‌ఎం తారాబాయి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రచార ఆర్భాటాలే.. అభివృద్ధి శూన్యం

- మాజీ జెడ్పీటీసీ మహానంది కృష్ణయ్య

మదనాపురం, ఆగస్టు 9 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచార ఆర్భాటాలకు రంగులు దిద్దడం తప్పా.. అభివృద్ధి చేసిందేమి లేదని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హయాంలో మంజూరైన భవనాలు, అభివృద్ధి పనులు తప్పా కొత్తగా ఎమ్మెల్యే చొరవతో ఒరిగిందేమీ లేదన్నారు. ఈనెల 11వ తేదీన జరిగే ప్రారంభోత్సవాలు, ఇతరాత్ర కార్యక్రమాలు అన్ని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చొరవతో మంజూరయ్యాయని, వాటికి ముసుగులు తొడిగి ప్రజల మధ్య ఆర్భాటాలు చేసేందుకే స్థానిక నాయకులు ఆరాటం చెందడం హాస్యాస్పదమన్నారు. మాయ మాటలు చెప్పడం మానేసి అభివృద్ధి కోసం ఆరాట పడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ తరపున ప్రజల కోసం పోరాడతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, పీఏసీసీఎస్ డైరెక్టర్ మురళి, నాయకులు మాసన్న, మనోజ్‌కుమార్, రమేశ్, రాములు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

- పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న భక్తులు

వనపర్తి టౌన్/గద్వాలటౌన్/ఆత్మకూరు/ ఖిల్లాఘణపురం /మదనాపురం/కొత్తకోట ఆగస్టు 9 : జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలోని ఆలయాల్లో ఉన్న నాగుల వద్ద శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో మొక్కులు చెల్లించేందుకు భక్తులు పోటెత్తారు. తనతో పాటు కుటుంబ సభ్యులను చల్లగా చూడాలంటూ నాగదేవతలకు నైవేద్యాలు, ఆవుపాలతో మొక్కులు చెల్లించారు.

గద్వాలలో నాగుల వద్ద పూజలు చేస్తున్న భక్తులు

శ్రావణమాసంలో ఆర్టీసీ ప్రత్యేక రాయితీ

వనపర్తి టౌన్, ఆగస్టు 9: శ్రావణమాసం పురస్కరించుకొని ఆర్టీసీ సంస్థ ప్రత్యేక రాయితీలను కల్పిస్తుందని డిపో మేనేజర్ వేణుగోపాల్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలు, తీర్థయాత్రలు, విహార యాత్రలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లక్షరీ బస్సులు 10శాతం రాయితీతో అతి తక్కువ ధరకే అద్దెకు ఇస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి ఉద్యోగ మేళా

వనపర్తి టౌన్, ఆగస్టు 9 : నిరుద్యోగ యువతలకు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కో–ఆర్డినేటర్ భాస్కర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 10, 11 తేదీల్లో కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూలో పదో తరగతి, ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, ఎంటెక్, ఫార్మసీ, బీఫార్మసి, ఎంఫార్మసీ, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

ఆదివాసీ హక్కుల సాధనకు సేవాలాల్ కృషి

ఖిల్లాఘణపురం, ఆగస్టు 9 : ఆదివాసీ హక్కుల సాధనకు సేవాలాల్ కృ